
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 22-02-2026 సంపుటి : 1 సంచిక : 161 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



# కనిగిరిలో మార్మోగిన

# 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' నినాదం













## - స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి :

కనిగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో మున్సిపల్ అధికారులు భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జెండా ఊపి ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. కేవలం ప్రారంభించడమే కాకుండా, ఆయన స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేయడం ద్వారా కార్యకర్తల్లో మరియు స్థానిక ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ?మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని ప్రజలకు స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న అనంతరం అక్కడ ఉన్న అధికారులతో కలిసి ఆయన పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో, సమాజంలోని పరిసరాలను కూడా అదే రీతిలో కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు ఒక యజ్ఞంలా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ?ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత మరియు పరిశుభ్రమైన కనిగిరిని నిర్మించుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉన్నతాధికారులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శుభ్రమైన గిద్దలూరు మన అందరి బాధ్యత





**-స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల**



గిద్దలూరు : ప్రజలకు చేరువ

గిద్దలూరు పట్టణంలోనీ గిద్దలూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో “స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం ఏర్పాటు చేశారు.గిద్దలూరు పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన “స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ,ఈ - వ్యర్థాలు అయిన పాత మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీలు, చార్జర్లు, వైర్లు వంటి వస్తువులను సాధారణ చెత్తలో కలపకూడదని, రోడ్లపై పడవేయకూడదని ప్రజలకు సూచించారు.ఇలాంటి ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి, భూగర్భ జలాలకు మరియు మన ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. ప్రత్యేక సేకరణ కేంద్రాలకు అందజేసి సక్రమంగా రీసైకిల్ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.శుభ్రమైన గిద్దలూరు – మన అందరి బాధ్యత” అనే నినాదంతో ప్రతి ఇంటి నుంచీ సహకారం అందించాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు , మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య , మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్ షా వలి, పట్టణ కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, అభిమానులు, పురపాలక అధికారులు , సిబ్బంది మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం లో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల





కొమరోలు : ప్రజలకు చేరువ

కొమరోలు మండలం తాటిచర్ల తాటిచర్ల పంచాయతీ నందు ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి మరో ముందడుగుగా శ్రీరామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఫ్యాక్టరీ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి (కనిగిరి శాసనసభ్యులు) గూడూరి ఎరిక్షన్ బాబు (ఎర్రగుండపాలెం ఇంచార్జ్) ఏలూరు సాంబశివరావు (పర్చూరు శాసనసభ్యులు) కందుల నారాయణ రెడ్డి (మార్కాపురం శాసనసభ్యులు) తో కలిసి ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఫ్యాక్టరీని ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు నాణ్యమైన మొక్కజొన్న విత్తనాలు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి సాంకేతిక ఆధునికతను అందించడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రైతు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది” అని తెలిపారు అనంతరం శ్రీ రామ మొక్కజొన్న సీడ్స్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీను పరిశీలించి వాటి పనితీరు అడిగి తెలుసుకోవడం జరిగింది. చివరగా శ్రీ రామ కంపెనీ వారు శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కంబం గిద్దలూరు మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ లు పూనూరి భూపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య , నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ప్రారంభోత్సవం లో భారీగా పాల్గొన్నారు.

# నరాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ





బేస్తవారిపేట: ప్రజలకి చేరువ

బేస్తవారిపేట పట్టణంలోనీ నరాల నారాయణ రెడ్డి శ్రీమతి పార్వతి దంపతుల కుమారుని వివాహ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులు చి” సాయి రమేశ్ రెడ్డి ఉ కావ్య “ లను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూనూరి భూపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య, సోరెడ్డి మోహన్ రెడ్డి, జగన్ రెడ్డి, నరాల చెన్నా రెడ్డి,మట్టా రమేష్,నంది శ్రీనివాసులు, కడియం శేషగిరి తదితర నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# డీఎస్సీ పోస్టుల పెంపుపై ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి వినతి

కనిగిరి : ప్రజలకు చేరువ



జిల్లాలో ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలను ప్రతిబింబిస్తూ, త్వరలో విడుదల కానున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో జిల్లాకు అత్యధిక పోస్టులు కేటాయించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ డీఎస్సీ అభ్యర్థులు ఒక ముఖ్యమైన వినతిని అందించారు. కనిగిరి ఎమ్మెల్యే మరియు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ని అభ్యర్థుల బృందం కలిసి, జిల్లాలోని ఖాళీల వివరాలను మరియు అభ్యర్థుల ఆవేదనను వారి దృష్టికి తీసుకెళ్లింది. గత కొంతకాలంగా జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు అధికంగా ఉన్నప్పటికీ, నోటిఫికేషన్‌లో తగిన సంఖ్యలో పోస్టులు రాకపోతే స్థానిక నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని వారు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు.?ఈ విన్నపంపై సానుకూలంగా స్పందించిన డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ప్రకాశం జిల్లాలోని పాఠశాలల్లో ఉన్న ఖాళీల గణాంకాలను పరిశీలించి, గరిష్ట స్థాయిలో పోస్టులు కేటాయించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అభ్యర్థులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కుట్టు మిషన్లు పంపిణీ....

గిద్దలూరు : ప్రజలకు చేరువ



గిద్దలూరు నియోజకవర్గంలోని గిద్దలూరు పట్టణం నందు అస్తానీ ఇ ఖాజా షామ్స్ ఆస్థానం నందు నాయబ్ ఖాజా షామ్స్ గ్రీన్ లైఫ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో స్మార్ట్ కుట్టు మిషన్ లు పంపిణీ చేస్తున్నట్లు ఇప్పటికీ 220 మందికి పంపిణీ చేస్తున్నట్లు నాయబ్ ఖాజా షామ్స్ తలిపారు. నాయబ్ ఖాజా షామ్స్ మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ ద్వారా పేద ప్రజలకు తన వంతు సొంతంగా తనకంటూ ఒక్క పని ఉంటుంది. అని తలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో కొంత మందిని ఎంపిక చేసి అందులో పేదవారిని గుర్తించి వారికి కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్నామని నాయబ్ ఖాజా షామ్స్ తలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల రెడ్డి గారు, ఈదుల వెంకట రమి రెడ్డి గారు,రాజా బాయ్ గారు, నజీర్, భాష, షేక్ . షాహిన బేగం, రజియా, అమీనా, మహబూబ్ బి, దస్తగిరమ్మ, మాలిక్ భాష, బీబీ, మహబూబ్ భాష, షేక్ జిలానీ, హసన్ బి, మొదలగు వారు పాల్గొన్నారు.

# చాటకొండ వివాహ వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల



గిద్దలూరు : ప్రజలకు చేరువ

గిద్దలూరు పట్టణంలోనీ చాటకొండ సురేంద్ర కుమార్ శ్రీమతి సుధారాణి దంపతుల కుమారుని వివాహ వేడుకలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులు చి” హితేష్ ఉ సౌమ్యలను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య,పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస్ రెడ్డి , దమ్మాల జనార్ధన్,పోలేపల్లి నరేంద్ర , పట్టణ కౌన్సిలర్ లు , వార్డు నాయకులు, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# కోళ్లీ వారి వివాహ వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల



గిద్దలూరు : ప్రజలకు చేరువ

గిద్దలూరు పట్టణంలోనీ కోళ్లీ మురళీ క్రిష్ణ శ్రీమతి వెంకట రత్నమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులు చి” వెంకటేష్ ఉ నినిత లను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య , పట్టణ కౌన్సిలర్ లు , వార్డు నాయకులు, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# నటుకుల వారి వివాహ వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల

గిద్దలూరు : ప్రజలకు చేరువ



గిద్దలూరు పట్టణంలోనీ శ్రీ నటుకుల శివరామ్ శ్రీమతి వేదవతి దంపతుల కుమార్తె వివాహ వేడుకలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులు చి” మౌర్య ఉ ప్రేమ్ చశీద్ లను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, కౌన్సిలర్ లోక్కు రమేష్ , దమ్మాల జనార్ధన్,పోలేపల్లి నరేంద్ర , పట్టణ కౌన్సిలర్ లు , వార్డు నాయకులు, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ప్రధానిమోదీపై కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలను ఖండించిన మాదినేని లక్ష్మణ్



**చంద్రశేఖరపురం :, ప్రజలకు చేరువ**
దేశ రాజధాని ఢిల్లీలోని భారత మండపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రదర్శన చేపట్టిన ఘటనపై బిజెపి ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. సమ్మిట్ వేదిక సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకుని దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ భారత్ సాంకేతిక నైపుణ్యాన్ని, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం గ్లోబల్ ఏఐ సమ్మిట్ ను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు, ప్రముఖ టెక్ దిగ్గజాలు, అంతర్జాతీయ నిపుణులు హాజరై కృత్రిమ మేధస్సు రంగంలో భారతదేశ అభివృద్ధి, భవిష్యత్ దిశపై చర్చలు జరుపుతున్న వేళ ఇలాంటి గందరగోళ పరిస్థితులు సృష్టించడం తగదన్నారు. భారతదేశం ప్రపంచ వేదికపై తన సాంకేతిక ప్రతిభను ప్రదర్శిస్తున్న కీలక సందర్భంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి ఆందోళనలు చేపట్టడం కాంగ్రెస్ పార్టీకి మంచిది కాదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సృష్టించిన దౌర్జన్య పరిస్థితులపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బాధ్యత వహించాలని, ప్రధాని నరేంద్ర మోదీ మరియు బిజెపి నాయకులపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందిన క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పేరు పొందిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని అన్నారు దేశ సుపరిపాలన అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్న సమయంలో వ్యక్తిగత దోషములు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అన్నారు దేశ అభివృద్ధి సాంకేతిక ప్రగతి వంటి ముఖ్యాంశాలపై రాజకీయ పార్టీలు సమన్వయముతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, అంతర్జాతీయ వేదికలపై దేశ గౌరవాన్ని కాపాడడం ప్రతి భారతీయుడు బాధ్యత అని అన్నారు

## దోపిడీకి వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా పోరాడాలి




**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ**
దేశంలో నేటికీ కొనసాగుతున్న కార్మికుల, కష్టజీవుల దోపిడీకి వ్యతిరేకంగా శ్రామికులంతా ఐకమత్యంతో పోరాడాలని సిపిఎం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రెడ్ బుక్స్ డే కార్యక్రమంలో భాగంగా చదువుదాం సమాజాన్ని మార్చుదాం అనే అంశం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కష్ట జీవులను దోచుకోవడం నేటికీ కొనసాగుతున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా శ్రామికులందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. వి.ఐ.లెనిన్ రచించిన పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ సామ్రాజ్య వాదం అనే పుస్తకాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, ఎస్ తిరుపతిరెడ్డి, నర్సింహులు, మోహన్, కొండలరావు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కృషికి ఫలితం

**– గిద్దలూరుకు 50 పడకల ఆయుష్ ఆసుపత్రి మంజూరు**



**గిద్దలూరు : ప్రజలకు చేరువ**
గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో చేసిన ప్రయత్నాలకు ఫలితంగా గిద్దలూరులో 50 పడకల సమగ్ర ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి రూ.15 కోట్ల పరిపాలనా అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.2 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. గిద్దలూరు ప్రాంత ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ ఆసుపత్రి మంజూరు కోసం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లడం జరిగింది. చివరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ ఆసుపత్రిని మంజూరు చేయడం గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఒక ముఖ్యమైన అడుగు. ఈ సమగ్ర ఆయుష్ ఆసుపత్రి ఏర్పాటుతో గిద్దలూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి వైద్య సేవలు ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం గా, ప్రజలకు అవసరమైన వైద్య, విద్య మరియు మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శాసన సభ్యుల వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని ఆలయ ఆహ్వాన



**కొమరోలు: ప్రజలకు చేరువ**
ఈ సంవత్సరం మార్చి 18వ తేదీన జరగనున్నటువంటి శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని ఆలయం తిరుణాల సందర్భంగా ఆలయం నుండి మాగుటూరు వైపు వెళ్ళు దారి ప్రయాణికులకు యాత్రికులకు ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండలం తాటిచెర్ల మోటు వద్ద కలిసి వినతి పత్రాన్ని ఇచ్చినటువంటి ఆలయ కమిటీ సభ్యులు సుమారు 700 సంవత్సరాల పైన చరిత్ర కలిగినటువంటి ఆలయం యొక్క విశిష్టతను వారికి వివరిస్తూ వారితో పాటుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరీక్షన్ బాబు ని కూడా తిరునాళ్ల రోజున తప్పనిసరిగా రావాల్సిందిగా ఆహ్వానించడం అయినది. ఎన్నో దశాబ్దాలుగా కాటంరాజు స్వామి ఆలయం వద్ద అభివృద్ధి కార్యక్రమాలకు అండగా ఉంటున్నటువంటి మార్కాపురం శాసనసభ్యులు కందులను ప్రత్యేకంగా సన్మానించి శాలువతో సత్కరించిన కాటంరాజు దేవస్థాన కమిటీ సభ్యులు . ఈ కార్యక్రమం లో గిద్దలూరు మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య గారు, కొమరోల్ టీడీపీ మండలపార్టి అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు గారు, గవ్వల వెంకటేష్ పాల్గొన్నారు.

## నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ కి ఎంపికైనా విద్యార్థిని

**చంద్రశేఖరపురం : ప్రజలకు చేరువ**



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో చివరి సంవత్సరం చదువుతున్న ఎన్.లహరి చెస్ గేమ్ లో మంచి ప్రతిభ కనబరిచి నేషనల్ మహిళా చెస్ ఛాంపియన్ షిఫ్ కు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 21 నుంచి 23 తేదిలలో విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో జరిగే నేషనల్ చెస్ ఛాంపియన్ షిఫ్ లో లహరి పాల్గొంటారు. ఈ సందర్భంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే విద్యాసంస్థల వ్యవస్థాపకులు కదిరి బాబురావు, చైర్మన్ కె.వి ప్రకాశ్ రావు, సెక్రటరీ ఒకరెస్పాండంట్ కదిరి పార్ధసారధి, డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు, లహరి ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛాంపియన్ షిఫ్ లో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత




**గిద్దలూరు : ప్రజలకు చేరువ**
గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ ఈవి రమణబాబు మరియు అర్బన్ సీఐ సురేష్ ఆద్వర్యం లో సంయుక్తంగా మున్సిపల్ సిబ్బంది, పోలీసులు కలిసి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను శుభ్రపరిచారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని సూచించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అధికారులు--ప్రజలు సమన్వయంతో పనిచేస్తే పట్టణం పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పోలీసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణబాబు, ఏఎస్ఐ జిలాని స్వర్ణ వార్డు శానిటేషన్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందిటి హరీష్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మన్నేపల్లి శ్రీనివాసులు

**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ**



మండల కేంద్రంలోని పామూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పందిటి హరీష్ నూతన గృహప్రవేశం శనివారం పామూరు పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలలో సి ఎస్ పురం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు పూజా కార్యక్రమంలో పాల్గొని నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి అధ్యక్షుడు గ్రంధి హేమసుందరం, టిడిపి యువ నాయకులు బోయిన రాయుడు, నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**వలేటివారిపాలెం : ప్రజలకు చేరువ**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు పండితులు, అధికారులు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.
అనంతరం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు చక్కగా ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ప్రసాద్ కు ఎమ్మెల్యే సూచించారు. పలువురు భక్తులతో మాట్లాడి వసతుల గురించి వాకబు చేశారు. అన్న ప్రసాదం స్వీకరించడంతో పాటు భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, శనివారపు మాల్యాద్రి, కామినేని అశోక్, గొర్రెపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయికి దూసుకెళ్లిన స్పందన విద్యార్థిని

**రాచర్ల: : ప్రజలకు చేరువ**
రాచర్ల మండలం రాచర్ల గ్రామం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి "వక్త" పోటీలలో స్పందన హై స్కూల్ విద్యార్థిని పి.లలితాలహరి అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఆమె రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు అర్హత పొందిన లలితా లహరి, జిల్లా వేదికపై తన వక్తృత్వ నైపుణ్యంతో న్యాయనిర్ణేతలను మరియు ప్రేక్షకులను ఆకట్టుకుంది. స్పష్టమైన ఉచ్చారణ, విషయంపై పట్టు, ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శన ఆమెకు ఈ ఘన విజయం సాధించిపెట్టాయి. విజేతకు హృదయపూర్వక అభినందనలు పోటీ ఏదైనా వేదిక ఏదైన విజయం మాత్రం స్పందనదేనని మరోసారి నిరూపించిన విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయపతాకం ఎగరేయాలని ఆశీర్వదించారు. స్పందన విద్యాసంస్థలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాయని యాజమాన్యం పేర్కొన్నారు. విద్యార్థినికి తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఆకుపాటి



**పామూరు : ప్రజలకు చేరువ**
పామూరు పట్టణానికి చెందిన పత్తి మహంత్ పృథ్వీ – శిరీష నిశ్చితార్థ వేడుకలు శనివారం పామూరు లోని అనిల్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ప్రకాశం జిల్లా ఎంపిటిసి సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రేనాటి వెంకటేశ్వర్లు, గద్దె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

- ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయితే మంచి ఫలితాలు

ప్రజలకు చేరువ

స్థానిక తంగెళ్ళమూడి 1వార్డు సచివాలయం వద్ద 27, 28వ డివిజన్ల పరిధిలోని శనివారం భారతీయ ఆహార సంస్థ గోడౌన్లు ఏటిగట్టు ప్రాంతంలో "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "ఈ-వేస్ట్ సేకరణ థీమ్"తో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, ఏపియస్ ఆర్టీసీ విజయవాడ -2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు సంయుక్తంగా పాల్గొని, అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వార్డు సచివాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు.ముందుగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఏటిగట్టు ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, క్లాప్ మిత్రాలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని గంటలు పని చేస్తారు, ఏఏ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉదయం ముందుగా రోడ్లను శుభ్రం చేసి చెత్తను ఒక చోట ప్రోగు చేసి, ఇంటింటికి వెళ్ళి తడి, పొడి చెత్తను సేకరిస్తామని తెలిపారు. దీంతో జిల్లా కలెక్టరు స్పందిస్తూ అంతా బాగా చేసినా అన్ని చోట్ల చెత్త ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. దీంతో క్లాఫ్ మిత్రాలు ఇంటింటికి వెళ్ళినప్పుడు పనులు ఉన్నాయని చెత్తను తర్వాత ఇస్తామని చెప్పి తర్వాత రోడ్డు ప్రక్కల, బయట చెత్తను వేస్తున్నారని, పట్టణ ప్రాంతాల్లో కల్యాణ మండపాలు, కన్వెన్షన్ సెంటర్స్ వద్ద కార్యక్రమాలు అయిన తర్వాత చెత్తను రాత్రి సమయాలలో ఇక్కడకు తరలించి చెత్తను వేస్తున్నారని చెప్పారు. దీంతో స్పందిస్తూ జిల్లా కలెక్టరు శాశ్వత చర్యలకు నగరపాలక సంస్థ కమిషనరుకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని మండలాలు,బ మునిపాలిటీలో ఒక మహోద్యమంగా జరుగుతున్నాయన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం తంగెలమూడి ఏటిగట్టు ప్రాంతంలో నిర్వహించుచున్నామని అన్నారు. ఈ-వేస్ట్ పర్యావరణానికి విఘాతమని పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రమైన నగర, గ్రామాలు నిర్మాణ కోసం పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఛార్జర్లు, బ్యాటరీలు, టీవీలు, తదితర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా సేకరించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం మని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. శుభ్రమైన ఏలూరు, ఆరోగ్య కరమైన ఏలూరు 'మీ ఫిర్యాదు - మా ప్రాధాన్యం' పై ఇప్పటికే నగరపాలక సంస్థలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. మరలా ఈరోజు 9491041419 మీరు నేరుగా కాల్ చేయవచ్చునన్నారు. లేదా ఎస్ఎంఎస్ పంపవచ్చును లేదా వాట్సప్ ద్వారా మీ సమస్యలను తెలియ జేసినట్లయితే కొన్ని నిమిషాల్లో పరిష్కరించి, ఏలూరును పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. త్వరలో ఇక్కడ ఒక చెక్ పోస్టును ఏర్పాటు చేస్తామని, చెత్తను వేసే వాహనాలను ఫోటోలు తీసి వాట్స్అఫ్ పెట్టితే చర్యలు వెనువెంటనే తీసుకుంటామని, అలాగే చెక్ పోస్టును 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకుంటే పరిస్థితి తప్పక మారుతుందని, ఇందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీనివల్ల వ్యాధులు దూరం అవుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ఒక అభిరుచిగా చేసుకోవాలన్నారు. మన ఇంటితోపాటు చుట్టు ప్రక్కల పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. శీతాకాలం సీజన్లో అంటూ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని, చిన్నారులు, వృద్ధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**- ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ**

రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దుటకు, పరిశుభ్రంగా మార్చటం కోసం రాష్ట్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఒక ఉద్యమంగా ముందుకుతీసుకు వెళ్ళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒక అంశంమీద జరుగుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. క్లాప్ మిత్రాలకు తడి, పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలని, ప్రజలు అంతా సహకారం అందించినప్పుడే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణాలు, గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం కలుగుతుందన్నారు. ఎక్కడయినా చెత్తచెదారం వేసి వెళు ళ్తున్న వాహనాలను ఫోటోలు తీసి వాట్స్అఫ్ పెట్టినట్లయితే వెనువెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏలూరు పట్టణాన్ని ఆరోగ్యకరమైన, సుందరవదనంగా తీర్చిదిద్దుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

**- నగర మేయర్ షేక్ నూర్జహాన్**






**మాట్లాడుతూ**

ఏలూరు నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి వద్ద నుంచి చెత్తను వేర్వేరుగా (తడి, పొడి) క్లాప్ మిత్రాలకు అందజేయ్యాలని, ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. స్వచ్ఛమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి పునాది అని, ప్రజలంతా సహకరించాలని కోరారు. నగరంలో పారిశుధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. స్వర్ణాంధ్ర-- స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు ప్రజలందరూ చురుకుగా పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాదు, జిల్లా వివిధ శాఖలు అధికారులు, సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, నగర పాలక సంస్థ ఉద్యోగులు, వార్డు సచివాలయ ఉద్యోగులు, పట్టణ పలు విద్యాసంస్థలు విద్యార్థులు, యన్ సిసి, యన్ ఎస్ ఎస్, పలు సేవా సంస్థలు సభ్యులు, స్థానిక ప్రజలు, క్లాప్ మిత్రాలు, తదితరులు పాల్గొన్నారు.

# రూటు మార్చిన ఇసుకముఠా

- దాచారంలో మూసేశారు... ఇబ్రహీంపేట లో తెరిచారు
- ఆంధ్రా నుంచి అక్రమంగా తెలంగాణకు ఇసుక తరలింపు
- జేసీబీని ర్యాంపులో నుంచి బైటికి పంపిన తహశీల్దార్

ప్రజలకు చేరువ

ఉచిత ఇసుక విధానం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పక్కదారి పడుతోంది.ఎలాంటి అనుమతులు లేకున్నా రోడ్లు వేసి, ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. పగలంతా రోడ్డు వేసుకుంటూ రాత్రంతా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. గుంటూరు



నుంచి వచ్చిన కొంతమంది వ్యక్తులు దాచారంలో రోడ్డు వేసుకుంటూనే రాత్రి పూట తెలంగాణకు ఇసుకను తరలించారు.ఆ ఇసుక టిప్పర్ లను ములకలపల్లి,దమ్మపేట పాల్వంచలలో పలుమార్లు పోలీసులు పట్టుకోవడం జరిగింది.అదీగాక ఆంధ్రా నుంచి తెలంగాణకు వచ్చే ఇసుకను అరికట్టాలని, సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని ఖమ్మం సీపీ ఆదేశించిన సంగతి తెలిసిందే.

ఇబ్రహీంపేటకు రూటు మార్చిన విధానం ఇలా: ఉచితఇసుకవిధానం వల్ల ఆంధ్రాలో విక్రయించే అవకాశాలు లేకపోవడం, తెలంగాణకు తరలించడంలో అడ్డంకులు ఏర్పడటం,దాచారం గోదావరి రేవులో పోలవరం బ్యాక్ వాటర్ రావడంతో ఇసుకరవాణాకు బ్రేక్ పడింది.అంతటితో ఆగక అదే మండలంలోని ఇబ్రహీంపేటలో గోదావరి నది రోడ్డు వేయడం మొదలుపెట్టారు.రోడ్డుకు గ్రావెల్ పోయడానికి వచ్చిన తెలంగాణకు చెందిన టిప్పర్లలోనే ఇసుకను తెలంగాణకు రవాణా చేయడాన్ని గమనించిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు విలేకరులు ఇబ్రహీంపేట కు వెళ్లి టిప్పర్ డ్రైవర్ నుంచి సమాచారం తీసుకోవడం జరిగింది.ఎలాంటి అనుమతులు లేవని డ్రైవర్ చెప్పిన విషయాలను కొంతమంది విలేకరులు అధికారులకు తెలియజేశారు. స్పందించిన తహశీల్దార్ శనివారం ఇబ్రహీంపేట ర్యాంపు వద్దకు చేరుకొని గోదావరి ఇసుక ర్యాంపు లో ఉన్న జెసిబిని రోడ్డుపైకి తెప్పించి, ఇసుక రవాణా నిలిపివేయాలని, తిరిగి రవాణా జరగకుండా అక్కడ కాపలాగా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.

# హిందూ దైవాన్ని అవమానించిన వైసిపి ఎమ్మెల్సీలు

ప్రజలకు చేరువ

నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ జనసేన పార్టీ సయ్యద్ నాగుర్ వలి మాట్లాడుతూ ఇలా అన్నారు.వైకాపా ఎమ్మెల్సీల మహా అపచారం ముస్లిం సమాజం తరపున తీవ్ర ఖండన: సయ్యద్ నాగుర్ వలి శాసనమండలిలో నేడు వైకాపా ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు అత్యంత హేయమైనదని, ఇది కేవలం ఒక మతానికి జరిగిన అవమానం కాదు, భారత రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్,ఏపీ ముస్లిం చైతన్య వేదిక పల్నాడు జిల్లా సత్తనపల్లి నియోజకవర్గం సెక్రటరీగా మైనారిటీగా మండిపడ్డారు సయ్యద్ నాగుర్ వలి హిందూ సమాజం కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను పట్టుకుని, కాళ్ళకు చెప్పులు వేసుకుని ఊరేగింపు చేయడం వైకాపా నేతల అహంకారానికి పరాకాష్ట. నిరసన అనంతరం ఆ పవిత్ర చిత్రపటాలను అక్కడే వదిలేసి వెళ్ళడం వారి అపచారానికి నిదర్శనం.నేడు హిందూ దైవాన్ని అవమానించిన వారు, రేపు అల్లాను లేదా ఏసుక్రీస్తును కూడా అపచారం చేస్తారు. అందుకే మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ దుశ్చర్యను నిరసించాలి.మన కూటమి ప్రభుత్వం అర్చకులతో పాటు ఇమామ్‌లు, మౌజన్‌లు పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచి, సర్వమతాలను గౌరవిస్తోంది.జగన్ పాలనలో 200 పైగా ఆలయాలపై దాడులు జరిగినా ఏ ఒక్కరిపై చర్యలు తీసుకోలేదు.దేవాలయ భూములు, చర్చి భూములువక్ఫ్ భూములను జగన్ ముఠా యథేచ్ఛగా కబ్జా చేసింది.కుంభకోణాల మరుగున పడవేసే ప్రయత్నం: టీటీడీలో జరిగిన కల్తీ నెయ్యి పరకామణి కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే ఎమ్మెల్సీలు సభను అడ్డుకుంటున్నారు."పరమత సహనమే



మనందరి అసలైన ధర్మం అదే మన బలం. వైకాపా చేస్తున్న ఈ మహా అపచారాలను నిరసించి, అన్ని మతాలను, ధర్మాలను కాపాడుకోవాలని సయ్యద్ నాగుర్ వలి ప్రజలకు పిలుపునిచ్చారు.


# అంబటిని కలిసిన వైసీపీ నేతలు

ప్రజలకు చేరువ



మాజీ మంత్రి అంబటి రాంబాబును మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జెట్టి గురునాధరావు నెం.1 ఛానల్ అధినేత మంచాల సుధాకర్ నాయుడు, కనుమరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( సౌజన్య బాబురావు), వి.పరమేశ్వరరావు, స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీ సుధాకర్ నాయుడు, జంగ బాబ్జి, మోహన్ రావు, పోతన జ్ఞాని తదితరులు పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు అంబటి రాంబాబు, వారి ఇంటి పై జరిగిన అధికారపక్ష నాయకుల దాడులు పరిణామాలపై అప్పటి పరిస్థితులు తెలుసుకొని ఖండించారు. తెలుగుదేశం నాయకులు చేసిన దాడి సరైన నిర్ణయం కాదని, దీనికి తగిన మూల్యం చెల్లించుకునే పరిస్థితులు వస్తాయని గుర్తించుకోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని వైసీపీ నేతలు తెలియజేశారు.

# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పై అవగాహన







ప్రజలకు చేరువ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినుకొండలో శనివారం పర్యటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛరథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ


ప్రజలకు చేరువ



చేబ్రోలు మండల పరిధిలో అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. మండల పరిధిలోని నలుగురు వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షలు చొప్పున మొత్తం రూ.6 లక్షలు విలువగల నాలుగు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు, తెలుగుదేశం పార్టీ చేబ్రోలు మండల అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు,కూటమి నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలి

ప్రజలకు చేరువ




క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి తొలిమెట్టు జీవిత గమ్యానికి పునాది అని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్,రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ముఖ్య ఆర్థిక అధికారి కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు.జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ,1981 నుండి 1986 వ సంవత్సర పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో పెదకూరపాడు లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ అవర్లను పురస్కరించుకొని న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీని శనివారం సుబ్బారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యేంతవరకు ప్రతిరోజు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేస్తామన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ పట్టుదలతో ,ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది లేదన్నారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని అలాంటి విద్యను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచినీళ్ల శ్రీధర్, చెన్నంశెట్టి బాజి,దాసరి విజయ్ బెన్నిబాబు, ఉపాధ్యాయులు మేడ రాధాకృష్ణ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.